నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

నకిరేకల్ ఉపాధి హామీ సిబ్బందికి సన్మానం

నవ తెలంగాణ -నకిరేకల్



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ పథకంలో దివ్యాంగ కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించినందుకు నకిరేకల్ మండల ఉపాధి హామీ సిబ్బందినీ మంగళవారం ఘనంగా సన్మానించారు. నకిరేకల్ ఏపీవో ఆర్. రమణయ్య, ఈసి బి. స్వాతి, టెక్నికల్ అసిస్టెంట్ ఆర్. రాధాకిషన్, కంప్యూటర్ ఆపరేటర్ నాగలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శేఖర్ రెడ్డి ,జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చండూరు



మండలంలోని పడమటితాళ్ళ గ్రామంలో ఆర్అండ్‌బీ రోడు మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం తో మంజూరైన పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మట్టి రోడ్డుతో గ్రామస్తులు అవస్థలు పడ్డారన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఈ బాధలు తీరున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, గంట సత్యం, మాజి సర్పంచ్ మేకల వెంకట్, మాజి ఉప సర్పంచ్ గంట తులశయ్య, గ్రామ శాఖ అద్యక్షుడు జిల్లా శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట నరసింహ, జిల్లా నరసింహ, సోము మల్లేష్, బుషిపాక శంకర్,జక్కర్తి రవి,గాలేంక గోపి,రామస్వామి, సోము నరసింహ, జిల్లా శ్రీరాములు, సింగం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







హామీల అమలు కోసం ప్రజా ఉద్యమాలు

- దేశ సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతున్న మోడీసర్కార్
- ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ విజయోత్సవాలు
- అమలు కానీ ఆరు గ్యారెంటీలు
- రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టత కరువు
- సీపీఐ(ఎం) మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటల హామీల అమలు కోసం ప్రజా ఉద్యమాలు చేపడ్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో పేన్న అనంత రామ శర్మ నగర్ లో కామ్రేడ్ రాచమల్ల రామచంద్రం, మారోజు చంద్రమౌళి ప్రాంగణంలో ప్రతినిధుల మహాసభ ప్రారంభమైంది. పార్టీ జెండాను సీనియర్ నాయకులు పామను గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అనంతరం అమరుల చిత్రపటాలకు పూలమాలాలు వేసి జోహార్లు అర్పించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన మహాసభలో తమ్మినేని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ దేశ ప్రజల సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతుందన్నారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలకు అదాని గ్రూప్ భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైందన్నారు. అదాని వ్యవహారం దేశానికి అప్రదిష్టంగా మారిందన్నారు. దీనిపై ఇప్పటికీ ప్రధాని మోడీ నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా విజయోత్సవాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికలసమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. రైతు భరోసా, రైతురుణమాఫీఐ స్పష్టతలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ పథకాన్ని సరిగా అమలు చేయడం లేదన్నారు. హైడ్రా, మూసీ వంటి వాటిని తీసుకొచ్చి ప్రజల సమస్యలనుతప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. హైడ్రాను తీసుకొచ్చి అక్రమంగా పేదల ఇండ్లను కూల్చడం సరైందికాదని, మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందే కాని 15వేల పేదల ఇండ్లనుకూలగొట్టకూడదన్నారు. ముందే పేదలకు ఇండ్లనునిర్మించి ఆ తరువాత మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో 3వేల ఎకరాలను గుంజుకుంటున్నారని, కలెక్టర్‌నునిలదీసిన ప్రజల ఇండ్లపై అర్ధరాత్రి ఇండ్ల మీద పడి మహిళలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాటల్లోనే ప్రజాస్వామ్యం ఉందని, చేతల్లో నిర్బంధకాండప్రయోగిస్తున్నారన్నారు. లగచర్లలో తొండలు కూడా గుడ్లు పెట్టనవి సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరైందికాదని, అక్కడ అన్ని పంటలు పండే భూములు ఉన్నాయని, పంటలు పండనిభూములను ప్రభుత్వం తీసుకోవాలని 2013 చట్టం చెప్తుందని అన్నారు. సీపీఎం పోరాటంతోనే ఫార్మాసిటీ రద్దు అయిందని, భవిష్యత్తులో హామీల అమలు కోసం ప్రభుత్వ మెడలువంచుతామన్నారు. ఇలాంటి పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి, మల్లు లక్ష్మీ, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్,సయ్యద్‌హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం,రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యమాల కేంద్రం మిర్యాలగూడ గడ్డ

- సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ - మిర్యాలగూడ టౌన్



ఆర్థికంగా సమాజంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ పట్టణం ఉద్యమాలకు అడ్డగా పేద ప్రజలకు అండగా కార్మిక పక్షపాతిగా కమ్యూనిస్టుల గడ్డగా ఎంతో వాసవిక్కిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్య లు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నాడు అనంతరామయ్య శర్మ ప్రాంగణంలో జరిగిన నల్లగొండ జిల్లా 21వ మహాసభలో ఆయన అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఒకప్పుడు ఎర్ర చొక్కా ధరించిన వారి పై దాడులు జరిపే వారిని ఆక్రమణంలోనే శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, కమ్యూనిస్టులు హత్యగావించబ దారన్నారు. అదేవిధంగా సీతారాంపురంలో ఉన్న ఆఫీసు ను తగలబెట్టారని తెలిపారు. పార్టీ ప్రతిష్టను నిలబెట్టుకుంటూ ప్రజా మద్దతును కూడబెట్టుకొని హంతకులకు పక్కలో బల్లెంల సీపీఐ(ఎం) విస్తరించిందని తెలిపారు. ఆక్రమణంలోనే మిర్యాలగూడ ప్రాంతం నుండి రెండు పర్యాయాలు అది బండి లక్ష్మీనారాయణ, మూడుసార్లు తాను గెలుపొందినట్టు వివరించారు. మిర్యాలగూడ పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం చేసిన పోరాట ఫలితంగానే ప్రకాష్ నగర్, సుందర్ నగర్, పేదలకు ఇల్లు కట్టించడం జరిగిందన్నారు. రైస్ మిల్లులో పనిచేసే హమాలీ కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు జరిగాయన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలపై రాజులేని పోరాటం జరుపుతున్నామని వివరించారు.

మోడీ మౌనం విడాలి..

- సీపీఐ(ఎం) కంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రధాని మోడీకి అత్యంత ప్రియమైన సన్నిహితుడు అదాని కుంభకోణాలు చేశాడని అమెరికా చట్టాలు నిగ్గుదేల్చినప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోడీ అదాని విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనం వహించడం ఏంటని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రశ్నించారు.. మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొని అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి మూడో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని రాష్ట్రాలలో జొరబడి ప్రభుత్వ ఆస్తుల్ని భూములను పొందే విధంగా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదాని లంచాలు ఇవ్వడంపై అమెరికా చట్టాలు ఇప్పటికే తప్పు పట్టాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ కు 1790 కోట్లు చేతులు మారినట్లు మీడియాలో ప్రచారం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీకి వంద కోట్లు చందా ఇస్తున్నట్లు ప్రకటించారు.. అమెరికా చట్టాల ప్రకారం నేరమని తెలిసినప్పటికీ ప్రధానమంత్రి మోడీ మౌనంగా ఉండడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో జరుగుతున్న సమావేశాల్లో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతుంటే స్పందించకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ వ్యతిరేకంగా పోరాడల్సిన సమయం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పాలకులు మారిన ప్రజా సమస్యలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల వెళ్లదీస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ఉన్నప్పటికీ ప్రజలకు ఏమి ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రశ్నించాలని, పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఐ(ఎం) కలసి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతున్నామని చెప్పారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఈ కుబేర్ 4 వేలకోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మోడల్ స్కూల్ టీచర్లకు 010 ద్వారా జీతాలు ఇవ్వాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఈ కుబేర్ 4వేల కోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరైన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి జీపీఎఫ్, టీఎస్, జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్స్, రిటైర్డ్ బెనిఫిట్స్ 4 వేల కోట్ల రూపాయల వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటన్నింటినీ విడుదల చేయాలని కోరారు. మోడల్ స్కూల్ టీచర్ జీతాలను 010 ద్వారా అందించాలన్నారు. కేజీబీవీ లో పనిచేస్తున్న వారికి మినిమం బేసిక్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో కాల నిర్ణయ పట్టిక అమలు చేయాలన్నారు. విద్యా కమిషన్ జీవోలో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ (ఇంగ్లీష్ మీడియం) తరగతులనుప్రారంభించాలన్నారు. ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లను పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డీఈఓ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పిఈటి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా 40 వేల కోట్ల రూపాయల వరకు ఉన్నాయని, త్వరితగతిన ఆయా పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.







నాసిరకం ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-కట్టంగూర్



ఫర్టిలైజర్ షాపు యజమానులు నాసిరకం వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఈదులూరు, కట్టంగూరు, బొల్లేపల్లి గ్రామాలలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికతనికి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు నాణ్యమైన ఉత్పత్తులను విక్రయించాలని, విక్రయించిన ప్రతి వస్తువుకు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. విత్తనాలు ఎరువులు పురుగుల మందులు సంబంధించిన నిల్వలను,,రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం గుర్తించిన కంపెనీలకు చెందిన ఉత్పత్తులను విక్రయించాలని చెప్పారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించని దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు డి ఏ పి ఎరువులకు బదులు నానో డి ఏ పి సింగిల్ సూపర్ పాస్ఫేట్ వినియోగించాలని సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వై గిరి ప్రసాద్, విస్తరణ అధికారులు పరుశురాం, నవీన్ ఉన్నారు.

కొంపెల్లి పత్తి మిల్లులో నిలువు దోపిడీ ..

- మిల్లు ఎదుట ధర్నాకు దిగిన రైతులు

నవతెలంగాణ-మునుగోడు

రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులను సీసీఐ అధికారులు , మిల్లు యాజమాన్యం కుమ్మక్కై తేమ , నాణ్యత పేరుతో మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఉన్న పత్తి మిల్లులో క్వింటల్ నుండి మూడు క్వింటాల వరకు తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడికి పాల్పడుతున్న సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతులు అమ్మేందుకు తెచ్చిన పత్తిని కాంట వేసి తర్వాత తరుగు తీసిన పత్తిని రసీదులో జమ చేయకుండా తీసివేయడం ఏంటని రైతులు ప్రశ్నించడంతో సీసీఐ అధికారులు, మిల్లు యాజమాన్యం వద్ద సమాధానం లేకపోవడంతో రైతులు మిల్లు ఎదుట ధర్నాకు దిగారు . విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ అధికారులు , స్థానిక ఎస్సై ఇరుగు రవి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు . ధర్నా చేయడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు . మిల్లు యజమాన్యం తీరుపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన పునరావృతమైతే సహించబోమని హెచ్చరించారు . తేమ తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి గ్రామం మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ , మక్కెన అప్పారావు , యువజన కాంగ్రెస్ నియోజవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి భయపడితే ప్రసాద్ , జీడిమడ్ల మల్లయ్య , జాల రాములు, సూర మహేష్ , దాం నరసింహ , సూర రమేష్ , జాల నరసింహ , మోగుదాల కుమార్ , సుర సురేష్ , బొల్లపల్లి కిరణ్ , తదితరులు ఉన్నారు .





పత్తిని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

సీసీఐ కేంద్రాల్లో పత్తిని వెనువెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదేశించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో వున్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన వెంటనే పత్తిని కోనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శని, అది, సోమవారాలు మూడు రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు కలెక్టరు తెలియజేశారు. మరోమారు ఇలా జరగకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనాథరాజు, మిల్లు నిర్వాహకులు కోటగిరి రమేష్, గజ్జల రామకృష్ణ, రైతులు ఉన్నారు.

సీసీ ,బీటీ రోడ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో 10లక్షలతో, కుర్మపల్లి గ్రామంలో 5లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు ,బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అనంతరం గోడుకొండ్ల గ్రామంలోని పాఠశాలను సందర్శించి,వివిధ పోటీల్లో కనబరిచిన విద్యారులను బహుమతులను అందజేయడంతో పాటు జాతీయ సైన్స్ ఫియర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి తోళ్ళ అజయ్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా అజయ్ కుమార్ హర్యానాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫియర్ లో పాల్గొనడం కోసం కావలిసిన సహాయ సహకారాలు ఎంపీపీ భవాని పవన్ 40వేల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ జడ్పీటీసీలు హరి నాయక్,నర్సింహా,అరుణ సురేష్ గౌడ్,మాజి ఎంపీపీలు రవి నాయక్, జిల్లా నాయకులు మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్,మాజి వైస్ ఎంపీపీ శత్రాఘ్న రాజు , తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం మరువలేనిది: ఎంపీడీవో

నవతెలంగాణ-కోదాడరూరల్



దాతల సహాయం మరువలేనిదని ఎంపీడీవో రామచంద్రరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన బాడిష యలమంద సాయమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ బాక్స్ కోసం కోదాడ పట్టణానికి వెళ్లి డబ్బులు చెల్లించి ఫ్రీజర్ బాక్స్ తెచ్చుకోలేని పేద ప్రజల ఇబ్బందులను గమనించి ఈ సహాయం అందించిన ఎలమంద సాయమ్మల కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బానిస పెద్ద నరసింహారావు, చిన్న నరసింహారావు, వెంకన్న, లక్ష్మీనరసింహ, ఆదిలక్ష్మి, ఎంపీ ఓ పాండురంగన్న, గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కానిస్టేబుళ్లకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోనే పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగంలో చేరిన ఐదు మండలాలకు సంబంధించి 31 మంది కానిస్టేబుల్ లకు సీఐ చరమందరాజు విధులు బాధ్యతలు పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో ఏ విధంగా మెలగాలి అనే విషయాలను తెలియజేశారు. నూతనంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాల నరికట్టడం నేరస్తులను పట్టుకోవడం సైబర్ మోసాలను గుర్తించడం తదితర నిత్యం పోలీస్ స్టేషన్లలో జరిగే కార్యక్రమాల గురించి వారి వీధులు బాధ్యతల గురించి ఆయన చక్కగా నూతన అభ్యర్థులకు వివరించారు నూతనంగా పోస్టింగ్ లో చేరిన వారు వారు పనిచేసే పోలీస్ స్టేషన్ లకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

- గ్రామాల్లో జోరుగా బియ్యం దందా
- రూ.10కి కొని రూ.25 కు అమ్ముకుంటున్న వైనం
- పోలీసులకు భారీగా పట్టుబడుతున్న దళారులు

నవతెలంగాణ-మునగాల



ప్రభుత్వం పేదలకందించే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. గ్రామ గ్రామాన అక్రమ బియ్యం వ్యాపారాలు జోరుగా కొన సాగుతున్నాయి. దళారులు గ్రామాల్లో వినియోగదారులు నుండి 8, 10 రూపాయలకు కొనుగోలు చేసి ఇదే బియ్యాన్ని 25 రూపాయలకు పైగా అమ్ముకుంటున్నారు. దళారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని కొంత మంది మిల్లర్లు సిఎంఆర్‌కు పంపిస్తున్నారనే ఆరోపణలూ వున్నాయి. మరికొంత మంది జిల్లా సరిహద్దులు దాటిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారులు సగం మంది కూడా ఈ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవటం లేదు. దొడ్డురకం బియ్యం కావటంతో అనేక మంది ఈ బియ్యాన్ని తినేందుకు ఇష్టపడటం లేదు. నూటికి 80శాతం మంది ప్రజలు సన్న బియ్యాన్నే వినియోగిస్తున్నారు. దీంతో ప్రభుత్వం నుంచి నెల నెలా అందే రేషన్ బియ్యం అధిక శాతం దుబారా అవుతున్నాయి. మండలంలో కొంత మంది రేషన్ డీలర్లు కూడా ఈ బియ్యం దందా చేస్తున్నట్లు సమాచారం. బయో మెట్రిక్ ద్వారా వేలి ముద్రలు వేయించుకొని వారి నుండి తక్కువ ధరలకు కొని ఎక్కువ ధరలకు అ మ్ముకుంటున్నట్లు గ్రామాల్లో చర్చ జరుగుతుంది. పోలీసులు అక్రమ రేషన్ బియ్యం అమ్మకాలపై నిఘా పెంచారు. ఇటివల అక్రమంగా నిల్వవుంచిన బియ్యం స్థావరాలపై మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ దాడులు నిర్వహించారు. ఈ ఏడాది 11కేసుల్లో 152.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. బియ్యం దందా చేసే వారిపై పోలీసులు కేసులు చేస్తున్నా దొంగ దారులను వెతుక్కుంటూనే వున్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 13,743 రేషన్ కార్డులు వున్నాయి. ఇందులో 746 అంత్యోదయ, 12,997 తెల్ల రేషన్ కార్డులు వున్నాయి. ఈ కార్డుల ద్వారా ప్రతి నెల 29మంది డీలర్లకు 2393.98 క్వింటాళ్ల బియ్యం మంజూరు అతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కిలో బియ్యానికి 43రూపాయలు ఖర్చు చేసి వినియోగదారులకు నెల నెలా రేషన్ బియ్యం అందిస్తుంది. మండలంలోని లబ్దిదారులకు నెలనెలా బియ్యం అందించేందుకు సుమారు 1కోటి 2లక్షలు. ఏడాదికి రూ.12కోట్ల 24 లక్షలను వెచ్చిస్తుంది. పేద మధ్యతరగతి వర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార బద్రత కార్డులను జారీ చేసింది. కార్డుల ద్వారా కిలో రేషన్ బియ్యం 2 రూపాయలకు నెలనెలా అందిస్తుంది. అయితే కరోనా కాలం నుంచి రేషన్ కార్డు వున్న ప్రతి లబ్దిదారునికి పూర్తిగా ఉచితం బియ్యం పంపిణీ చేపట్టింది. సన్న బియ్యం వినియోగానికి అలవాటు పడ్డ జనాలు రేషన్ నుంచి లభ్యమయ్యే దొడ్డు రకం బియ్యాన్ని తినేందుకు ఆసక్తి చూపటం లేదు. బయటి దేశాల్లో ఈ బియ్యానికి బాగా డిమాండ్ వుండటంతో బియ్యం దందాలు మరింత అధికమయ్యాయి. రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమలులోకి వచ్చినప్పటికీ అక్రమాలు ఆగటంలేదు. అక్రమ వ్యాపారాలను అడ్డుకునేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతాంగానికి ఏమి చేశారని సంబురాలు

- కేంద్రం డీఏపీ ధరలు తగ్గించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎన్నికల ముందు రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంబురాలని ప్రభుత్వం ఆర్భాటం చేయడంలో అర్థం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు రైతాంగానికి రుణమాఫీ చేస్తామని చెప్పారని, ఏడాది అవుతున్న నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని తెలిపారు. రైతు భరోసా ఎకరాకు రూ.15000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామనటం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డీఏపి ధరలను మూడుసార్లు పెంచడం మూలంగా రైతాంగాం పై బస్తాకు రూ.200 భారం పడుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే డి ఏ పి ఇతర ఎరువులు, పురుగుల మందులు సబ్సిడీ ధరకే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

సాధించిన ప్రగతిపై విజయోత్సవాలు

అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియపర చడానికే జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన 2కె రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అర్బన్ డే సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కెరన్ ప్రారంభించడం హర్షణీయమన్నారు. మున్సిపల్ చైర్మెన్, కమీషనర్, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచడానికి పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సేవల ద్వారానే మున్సిపాలిటీకి జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి అవార్డులు లభించాయని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక ఏడాది పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపు తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్‌ల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. అత్యుత్తమ సేవలను అందించిన కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, ఎస్ ఐ లు సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ యం సురేష్, బూర సతీష్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దీన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మనోజ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మెప్మా ఇంచార్జ్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వికలాంగులు అన్ని రంగాల్లోనూ ముందు ఉండి వారి భవిష్యత్తుకు పునాది బాట వేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని ఐడిఓసి సమా వేశం మందిరం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అందుకు వికలాంగులు శు భాకాంక్షలు తెలుపుతూ వారు అన్ని రంగాల్లో ముందుండి తమ కాళ్ల మీద తాము జీవించే విధంగా నిర్దిష్ట ప్రణాళికలు రూపొం దించుకోవాలన్నారు. కలెక్టరేట్ అన్ని బ్లాకులలో మూత్రశాలలు, మరుగు దొడ్లు త్వరలో నిర్మించడం జరుగుతుందన్నారు. వికలాంగులకు పింఛన్ రూ.4016 ఇస్తున్నామని, ట్రై సైకిళ్లు, బ్యాటరీ సైకిల్స్ జిల్లాలో కొన్ని మండలాల్లో ఇవ్వడం జరిగిందని, మిగతా చోట్ల కూడా ఇస్తున్నట్టు తెలిపారు. వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 9 న నిర్వ హించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బ వ్ న వ ు త ు ల ు ప్రదానం చేశారు. జిల్లాలో 2024 డీఎస్సి లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన తుపాకుల సంధ్య, ఎస్ఏ సోషల్ కుసుమవారిగూడెం, కొలిచెల ఉమ, ఎస్ జి, అనంతగిరి, హుస్సేనాబాద్ శ్రీనివాస చారి, ఎస్ జి టి, ఎండ్లపల్లి, జె.బిక్షం నాయక్, తెలుగు పండిట్, కోడూర్, జాటంగి సొన్నయ్య ఎస్ జి టి, శిల్పకుంట్ల, మట్టపల్లి సైదులు, ఎస్ జి టి, ఏపూర్, అల్లి సైదులు, ఎస్ జి టి, మున్యా నాయక్ తండ వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు, జిల్లా దివ్యాంగుల, స్త్రీ శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి నరసింహారావు, డిటి డివో శంకర్, డి సి హెచ్ ఎస్ డా,, వెంకటేశ్వర్లు, మెప్మా పి డి వై. రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే పోలీసుల లక్ష్యం

- సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి



పోలీస్ వృత్తి ఉన్నతమైనదని, నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను నాయక్ అన్నారు.9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 16 మంది పురుషులు,6 గురు మహిళలు మొత్తం 22 మంది నూతన కానిస్టేబుల్స్ సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి,నూతనకల్,మద్దిరాల పోలీస్ స్టేషన్లో మంగళవారం రిపోర్ట్ చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి పలు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడినదని,పోలీసు విధులు చాలా ప్రత్యేకమైనవని,ఉన్నత లక్ష్యంతో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. .క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అక్రమ రవాణా,పిడిఎస్ బియ్యం,డ్రగ్స్, సైబర్ నేరాల లాంటి అసాంఘిక కార్యకలాపాలను నివారించడంలో నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, నూతనకల్ ఎస్సై మహేంద్రనాథ్,మద్దిరాల ఎస్సై వీరయ్య నూతన కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీ కెమెరా పెట్టాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో రెండవ అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌లో ప్రతి షెడ్‌లో సీసీ కెమెరాలు పెట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఎదుట స్వీపర్లతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో రైతుల ధాన్యం కాంట వేసి బస్తాలు కుట్టి షెడ్ లో పెట్టిన తర్వాత 39 ధాన్యం బస్తాలు దొంగిలించారనే నెపంతో స్వీపర్లకు రావాల్సిన రోజూ వారి కూలి కమీషన్ దార్లు ఇవ్వకుండా వట్ల బస్తాలు దొరికిన తర్వాతనే కూలిఇస్తామని చెప్పడం అన్యాయమని విమర్శించారు. ఒక్క షెడ్ కింద ఉండే ఇద్దరు మహిళా స్వీపర్లు 39 బస్తాలు దొంగతనం చేసే అవకాశం ఉంటుందా అని నెమ్మాది ప్రశ్నించారు. ఖరీదు దారుల గుమాస్తాలు, మిల్లు గుమాస్తాలకి తేల్వకుండా ఎలా బస్తాలు మాయం అయ్యాయో ఇంత వరకు ఎందుకు మార్కెట్ సెక్రటరీ తేల్చడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరో చేసిన నేరానికి మహిళా స్వీపర్లను బాధ్యులను చేయడం అన్యయం అన్నారు. వెంటనే ధాన్యం బస్తాలు మాయం కావటం పై విచారణ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, జ్యోతి, గురవయ్య, సుశీలమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మోతే

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని ఆ సంఘం ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో సంఘం నాయకుల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేవారు పేదలు మధ్యతరగతి వారు చెందిన విద్యార్థులు ఉన్నారు ప్రభుత్వం విద్యార్థుల పౌష్టికాహారానికి అధిక నిధులు కేటాయించడంలో విఫలమైందన్నారు ఒక విద్యార్థికి రోజు ఎనిమిది రూపాయల కేటాయిస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు సరైన భోజనం లేక విద్యార్థులు అర్ధ ఆకలితో అల్లాడిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు సరియైన పౌష్టికాహారం అందక విద్యార్థులు అనారోగ్య సమస్యలతో సతమత మవు తున్నారని ఆవేదన చెందారు ఈ కార్యక్రమంలో మహేష్ రాకేష్ గణేష్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోనే మున్సిపాలిటీలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మున్సిపాలిటీ సిబ్బంది 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి గెల్లి రవి కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ఆశాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు వివిధ సర్వేల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్‌కె యాకూబ్ అన్నారు. 2021, 2023లో మూడుసార్లు సర్వే చేసిన అమౌంట్ ఆల్బెం డజోల్ టాబ్లెట్లు ప్రోగ్రాం అమౌంట్ రెండుసార్లు పెండింగ్లో ఉన్నాయని పల్స్ పోలియో 2024లో రెండు పేమెంట్లు పెండింగ్లో ఉన్నాయని టీవీ సర్వే చేసిన బిల్లులు కూడా ఆరు నెలల పాటు కంటిన్యూగా పెండింగ్‌లో ఉన్నాయని ఆశ వర్కర్లు సర్వే చేస్తే వాటి బిల్లు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. బిల్ పేపర్స్ జిరాక్సులు కూడా వీరికి ఇచ్చే రూ.9,900 జీవితంలోనే జిరాక్సులు తీయవలసి వస్తుందని టీపీడీఏలు కూడా పెండింగ్ లోనే ఉన్నాయని నెలకు రెండుసార్లు పిహెచ్ సీ మీటింగులకు వస్తే వాటి చార్జీలు కూడా ఇంతవరకు చెల్లించలేదని యాకూబ్ అన్నారు. ఓ పక్క ప్రభుత్వం సర్కిల్ జారీ చేసి బిల్లులు మొత్తం శాంక్షన్ అయినట్టుగా చెప్తుంటే అధికారులు ఎందుకు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా లక్ష్మి కోటేశ్వరమ్మ అంజమ్మ ధనలక్ష్మి జయమ్మ సుధా భద్రమ్మ పాల్గొన్నారు.

వాటర్ హీటర్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రమాదవశాత్తు వాటర్ హీటర్ పట్టుకుని విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన ఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమరబండ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమరబండ గ్రామంలో షేక్ నస్రిన్ భర్త మహమూద్ దంపతులకు ఇద్దరు పిల్లలు. మహముదు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. మంగళవారం పిల్లల స్నానం కోసం వాటర్ హీటర్ తోటి నీటిని వేడి చేస్తున్న క్రమంలో షేక్ నస్రీన్(28) విద్యుత్ షాక్ తగిలింది. స్థానికులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త మహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నిధానంలో 23వ రోజు 400 మంది స్వాములకు అన్నదానం చేయడం జరిగింది ఈరోజు స్వాములకు అన్నదాతగా అయినాల సుబ్బారావు ఐదో వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని అయినాల అరుణ స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

.అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో జాతీయ రహదారిని అనుకోని ఉన్న శ్రీ గురుదత్త ధర్మశాస్త్ర అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం కావడంతో స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పత్తిపాక కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో దాతలు నరేందర్, నయనతారల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి: ఏడీఏ

నవతెలంగాణ-మునగాల

ఈ యాసంగిలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని కోదాడ ఏడిఏ ఎల్లయ్య అన్నారు. మంగ ద్వారం మండల కేంద్రంలోని పలు విత్తనాల, ఎరువుల, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు మంచి విత్తనాలను అ .మ్మాలని సూచించారు, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. ఏడిఏ వెంట మండల వ్యవసాయ అధికారి బి.రాజు పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట



కులాంతర వివాహం చేసుకుందని అగ్రకుల దురహంకారంతో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగమణిని కుల దురహంకార హత్య చేసిన సోదరుడు పరమేష్ ను తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎంవిఎస్ భవన్‌లో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుందన్నారు. నాగమణికి తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి లో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని విమర్శించారు. నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నందిగామ సైదులు, నాగమణి, సుధాకర్, దుర్గారావు, గిరి, రమణ పాల్గొన్నారు.

ఆకాశంలో మబ్బులు.. రైతుల గుండెల్లో గుబులు

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతుందనే ఆందోళన

నవతెలంగాణ-మునగాల



గత మూడు రోజులుగా ఫెంగల్ తుఫాన్ కారణంగా ఆకాశంలో ఏర్పడుతున్న మబ్బులు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం ఎండక దిగులు చెందుతున్నారు. రెండు రోజులు క్రితం ఆదివారం సాయంత్రం వర్షం కురిసింది. వచ్చి పోయో వర్షానికి ఆరబోసిన ధాన్యాన్ని పోగులు చేయలేక రైతులు తిప్పలు పడుతున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్మి వుండటంతో రైతులు బిక్కు బిక్కు మంటు న్నారు. మంగళవారం కూడా చినుకులు రాలటంతో రైతులు లబోదిబోమంటున్నారు. ధాన్యం తడవ కుండా వుంచేందుకు ముప్పుతిప్పలు పడుతున్నారు. పగలనక రేయనక ధాన్యం రాసులు వద్దనే పడిగాపులు కాస్తున్నారు. రాత్రి పొద్దస్తమానం ఆకాశంలో మబ్బులు కమ్ముకుని వుంటున్నాయి. ఆరబోసిన ధాన్యం రోజుల తరబడి కూడా ఎండటం లేదని రైతులు తెలుపుతున్నారు. మ్యాచర్ రాకపోవటంతో ధాన్యం కాంటాలు కావటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంబ మాసూరి ధాన్యాన్ని కోనేందుకు బయటి వ్యాపారస్తులు రాకపోవడంతో రైతులకు తిప్పలు మరింత అధికమయ్యాయి. దీంతో మొత్తానికి మొత్తంగా రైతులు కొనుగోలు కేంద్రాలనే ఆశ్రయిస్తున్నారు. ధాన్యం అమ్ముకునేందుకు ఒక్కొక్క రైతు వారం పది రోజులు కేంద్రాలు వద్ద నే వుంటున్నారు. దాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద వసతులు లేవని రైతులు ఆరోపిస్తున్నారు. మునగాల ఐకెపి సెంటర్ వద్ద సరైన స్థలం లేక పోవటంతో ధాన్యం ఆరబెట్టుకోలేక పోతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. రైతులు పండించిన పంటలను అమ్ముకు నేందుకు హరిగోస పడుతున్నారు. ఈ వానాకాలంలో సాంబమసూరి ధాన్యం కొనేందుకు మిల్లర్లు అంతగా ఆశక్తి చూపటం లేదని రైతులు పెర్కొంటున్నారు. దీంతో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందు ముందుకు వస్తున్నారు. సరైన ఎండలు కాస్తేనే తమకు తిప్పలు తప్పుతాయని పలువురు రైతులు తెలుపుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



విద్యారు లకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం సందర్శించారు. స్టోర్ రూమ్, వంట గది, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మికి సూచించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు చెప్పారు. ఎంపీడీఓ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలను అనుసారం సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కల్పించారు అనంతరమైన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎ టీ ఎం కార్డ్ వివరాలు, ఓ టి వివరాలు ఇతరులకు తెలియపరచోద్దని తెలిపారు .ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని ,మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని సూచించారు విద్యార్థులను, బాలికలను వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి రాములు ,హెడ్ కానిస్టేబుల్ వేంకటేశ్వర్లు, హెూం గార్డ్ రమేష్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాబృందంచే అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోవాలని తెలంగాణ సాంస్కృతిక కళామండలి కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. మంగళవారం కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని బండరామారం, సూర్యనాయక్ తండ, మంచేతండగ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలపై అవ గాహన కల్పించారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ పెద్దలు మద్ది కృష్ణమూర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శి చైతన్య, వెంకటేశ్వర్లు, మహేందర్ సాంస్కృతిక సారథి టీం లీడర్లు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, రాధ, మల్లెపాక శిరీష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆయా పనులు కూడా టీచర్‌కే !

నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1 నందు ఆయా లేక పోవడంతో అన్ని పనులూ టీచరే చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పిల్లలను చూసుకోవడం వంట పని చేసుకోవడం ఇబ్బందికరంగా ఉందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు కొండ వినయకుమారి మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆయా జూలైలో పదవి విరమణ చేసినట్లు ఆమె తెలిపారు. ఒకవైపు పిల్లలను చూసుకోవాలి మరోవైపు వంట ఏర్పాటు చేయాలి దీంతో పని భారంగా మారింది అని తెలిపారు. ఇప్పటివరకు అధికారులు ఆయా ను ఏర్పాటు చేయలేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రానికి ఆయా ను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను కోరారు.

ప్రజాపాలన విజయోత్సవాల్లో జెడ్పీ సీఈవో శోభారాణి



నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో రైతువేదిక క్లస్టర్‌లో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఆశాల మీటింగ్‌లో జిల్లా పరిషత్ జెడ్పీ సీఈవో ఎన్ శోభారాణి హాజరై మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కీటక జనిత వ్యాధులు రాకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఆశాలకు పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పంచాయతీ సిబ్బందికి వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యామిని శృతి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

యాదాద్రి భువనగిరి

బుధవారం | డిసెంబర్ 04, 2024 | www.navatelangana.com

ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న 5 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయింపు కొరకు, అక్రిడేషన్ కార్డు ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టోల్గేట్ చార్జీల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిసాటి నాగరాజు, జగన్ రెడ్డి, ఎర్రసాని సతీష్, లింగనాయక్, బొమ్మ మల్లేష్, శ్రవణ్ కుమార్, ఉదరి శ్యాం, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, స్వామినాథం, కృష్ణ, యువరాజు పాల్గొన్నారు.

పిల్లలు లేకున్నా నడుస్తున్న శిశుగృహం

- దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ నిధులు
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్‌లో నెలకొల్పిన శిశుగృహలో చిన్న పిల్లలు లేకపోయినా నామమాత్రంగా కొనసాగుతోంది. ఎటువంటి విధులు నిర్వహించకుండానే ప్రతినెల శిశు గృహ మేనేజర్ నెలకు అక్షరాలా రూ. 30 వేలు జీతం తీసుకుంటున్న వైనం. బిల్డింగ్ అద్దె నెలకు రూ.17 వేలు, గత 8 నెలల నుండి అద్దె చెల్లిస్తున్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి.



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటైన శిశుగృహ నామ మాత్రంగానే మిగిలిపోయింది.

0 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలను సంరక్షించేందుకు శిశు గృహ

(మాతృత్వం ఒకవరం, దత్తత మరో మార్గమని) శిశు గృహను ప్రభుత్వం, జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు, శిశుగృహ మంజూరు కావడంతో, జీరో నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తల్లిదండ్రులు లేనివారు, ఉన్నా సాకలేని వారు శిశు గృహకు చిన్న పిల్లలను అప్పగిస్తారు. వారు అన్ని పరిశీలించి, శిశుగృహాలలో చేర్చుకొని వారికి, వైద్య, సదుపాయంతో పాటు పోషణ అందిస్తారు. కానీ

గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో శిశుగృహ ఉండేది. ఏర్పాటైన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాకు శిశ గృహ లేకపోవడంతో ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు 2022, సెప్టెంబర్ 15 న 8 మంది సిబ్బందితో శిశు గృహను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేశారు. కానీ ఏర్పాటుచేసిన రెండు మూడు నెలలకు సిబ్బంది ట్రాన్స్ఫర్ కావడంతో శిశుగృహ మూన్నాళ్ల ముచ్చటగా మారిపోయిందని బహిరంగ విమర్శలున్నాయి.

ఎవరెవరిని తీసుకుంటారు..

తల్లిదండ్రులు లేని పిల్లలను శిశు గృహలో చేర్చుకుంటారు. అలాగే దొరికిన పిల్లలను, సాగలేక తల్లి దండ్రులు వదిలేసిన పిల్లలను శిశు గృహలో చేర్చుకుంటారు.

సిబ్బంది వివరాలు ఇలా..

శిశుగృహలో ఒక మేనేజర్, సిసి గృహాలు మెయిన్‌టేన్ చేయడానికి సోషల్ వర్కర్, పిల్లల్ని చూడడానికి 6 ఆయాలు, ఒక చౌకిదార్ (అటెండర్), పార్ట్ టైం డాక్టరు ఒకరు చొప్పున మొత్తం 11 మంది సిబ్బంది పనిచేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వ ఆదిశగా సిబ్బంది కేటాయించకపోవడంతో నామమాత్రంగానే శిశు గృహ మిగిలిపోయిందనే విమర్శలు ఉన్నాయి.

సిబ్బంది లేక శిశుగృహకు వచ్చిన పిల్లలను హైదరాబాద్ శిశు గృహకు తరలింపు

ముఖ్యంగా శిశుగృహలో ఆయాలు, వైద్యసిబ్బంది లేకపోవడంతో హైదరాబాద్ శిశువిహార్‌కు తరలిస్తున్నారు. అలా తరలించడం వల్ల ప్రభుత్వ నిధులు మేనేజర్ జీతం, బిల్డింగ్ అదే నిధులు వృధాగా పోతున్నాయని, ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం కళ్ళు తెరిచి, శిశు గృహపై దృష్టి సాధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పైఅధికారులకు నివేదించాము: డీడబ్ల్యుడీఓ నరసింహారావు

శిశు గృహలో సిబ్బంది లేకపోవడంతో పిల్లలను హైదరాబాద్కు తరలిస్తున్న విషయం వాస్తవమే. ఈ విషయాన్ని కలెక్టర్ ద్వారా పైఅధికారులకు తెలియజేశాం.

విద్యాశాఖ ఆధ్వర్యంలో క్రీడలు



- సందర్శించిన కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. అందులో భాగంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, (బీచ మహల్లా)ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులు ఆడుతున్న క్రీడా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు ఎన్ని రోజుల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఏఏ ఆటలు ఎన్ని రోజులు ఆడిస్తున్నారని సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ బోధన మీద విద్యార్థులను ప్రశ్నలు వేసి ఆరా తీశారు. మధ్యాహ్నం భోజనం కమిటీ సభ్యులు పర్యవేక్షణ ఎలా జరుగుతుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, సుదర్శన్ రెడ్డి శ్రీలక్ష్మి హేమలత పాల్గొన్నారు.

15 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ-అడ్డ గూడూరు



ఈనెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు పిలుపునిచ్చారు. మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. డిసెంబర్ 15న చౌటుప్పల్ మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిత్యం ప్రజా సమస్యపై పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య వంతం చేయడంలో సీపీఎం పార్టీ ముందంజలో ఉందన్నాడానికి నిదర్శనంగా ఉంది కాని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయాన్ని అన్నారు . మండలాని అధివృద్ధి చేయకపోతే ప్రజా పోరాటాలు చేయక తప్పదని స్పష్టం చేశారు అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గుడెపు ఎల్లయ్యమాదను థామస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు.. 66 మోసాలు

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 6 గ్యారెంటీలు 66 మోసాలు అన్నట్లుగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, యస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 6 గ్యారెంటీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ రామన్నపేట మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. 6 గ్యారంటీ అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పనున్నారని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి మధుకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి నల్లబోతు మధు, ఓబీసీ మండలాధ్యక్షుడు రాపోలు నరేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆలేరు మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం కొలనుపాక గ్రామంలో బైక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భోగ శ్రీనివాస్, లక్ష్మి, రమ, తెరల శంకర్, మాస పేట రాజు, కటికే వెంకటేష్, కాంద్రాజు శ్రీనివాస్, అంకం రాజు, తెరాల నరసింహులు, అంకం శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, వడ్డేపల్లి కిషన్, అమరేందర్, సందీప్, శంకర్, అభిలాష్, కిషోర్, శ్యామల ,శ్రీకాంత్, జి పరశురాములు ,భాను, సారయ్య, కృష్ణమూర్తి, శివ, మైపాల్, భాస్కర్, అజయ్ పాల్గొన్నారు.

అలాగే.. ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో ఆలేరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం రాజు, పత్తి రాజు ,అయిలి సందీప్, నాయకులు బడుగు జహంగీర్,సముద్రాల శ్రీనివాస్, మర్రెడ్డి నరసింహారెడ్డి, పసునూరి వీరేశం, పత్తి రాములు,పంపరి లక్ష్మీనారాయణ,సుంకరి సృజన్ కుమార్,ద్వారపు రమణ, పూల హనుమంతు, సుక్కరాజు , భోగ శివ, ఎగ్గిడి సంపత్, కంతుల శంకర్, మైదం భాస్కర్, పాశికంటి సంపత్, సాయిబాబా, కటకం వెంకటేష్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గుండ్లగూడం గ్రామంలో మంగళవారం ఆలేటి లక్ష్మి, భర్త యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్,పార్టీ సీనియర్ నాయకులు, చైర్మన్లు, మాజీ వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు, జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న , న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, అధికారులు, మహిళా సంఘాల వారు సిబ్బంది పాల్గొన్నారు.

12నుంచి జిల్లా స్థాయి వీధి నాటకోత్సవాలు

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు

నవతెలంగాణ-రామన్నపేట



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల12, 13తేదీలలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి వీధి నాటకోత్సవాలను జిల్లా వ్యాప్తంగా కళాకారులు సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశం నాయకులు నాగటి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ వీధి నాటకోత్సవాల్లో నాటికలు, నృత్యాలు, పల్లె సుద్దులు, యక్షగానం, ఒగ్గు కథ గ్రామీణ వృత్తి కళాకారుల చేత అనేక రూపాల్లో కళా ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా కళాభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివ కుమార్, మండల కార్యదర్శి గంటపాక శ్రీకృష్ణ, నాయకులు పండుగ రాజమల్లు, తుర్కపల్లి నరేష్, కానుకుంట్ల ఉపేందర్, బర్రె మధు, గంటపాక పవన్, జిట్ట రాజేష్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లు లేక గ్రామాలు అస్తవ్యస్తం

నవతెలంగాణ-రామన్నపేట



సర్పంచ్‌లు లేక గ్రామాల్లో అన్ని సమస్యలే నెలకొని ఉన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల15.16.17లలో చౌటుప్పల మండల కేంద్రంలో సిపిఐఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని, సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ, నీటి సమస్య, రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి, నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, బావాండ్లపల్లి బాలరాజు, ఆముద అంజనేయులు, బోళ్ల వెంకన్న, గంజి అశోక్, సంతోష్, సత్యం పాల్గొన్నారు.



ప్రజాపాలనలో భాగంగా ర్యాలీ

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వ పిలుపుమేరకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్‌లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, కవిత, రేణుకుమార్, హనుమాన్‌ప్రసాద్, అంజయ్య పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు కాంగ్రెస్ అడ్డుకట్ట

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



నవతెలంగాణ-బీబీనగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం సహాయనిధితో పాటు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలలో అవినీతికి పాల్పడిందని, వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలలో మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తులు ఆన్‌లైన్ లోకి తెచ్చిందన్నారు. అంతేకాకుండా హాస్పటల్ వెరిఫికేషన్ కఠినంగా చేసి దొంగ బిల్లులకు అడ్డుకట్టు వేసిందన్నారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. అందుకే మునుపు ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కోట్ల రూపాయలు నిరుపేదల వైద్య సేవల కోసం అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోళ శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్బన్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భువనగిరి కలెక్టరేట్: భువనగిరి పట్టణంలోని రావిభద్రారెడ్డి గార్డెన్స్ లో మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం, పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్స్ పంపిణీ కలెక్టర్ హనుమంత రావుతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. సీయం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. రెసిడెన్సియల్ స్కూల్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహరం అందిస్తుందన్నారు, త్వరలో ఇండ్లు లేని పేదలకు



ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన విజయోత్సవాల భువనగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ డా.పట్లోళ్ల రఘువీర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తీ, సామాజిక కార్యకర్తలు సత్తి వెంకటరెడ్డి, దిడి బాలాజీ, కనుకుంట్ల కొండల్, అమిద్ పాషా, మున్సిపల్ చైర్మన్ పి వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

పేద ప్రజలకు ఆర్థిక సాయం, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట పట్టణం, బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఎర్ర శ్రీశైలం, గవ్వల రాజలింగం, ఎండి యూసుఫ్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసిల ద్వారా గత ప్రభుత్వం 450 కోట్లు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించాలని ఈ ఒక్క సంవత్సరంలో 830 కోట్లు అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కర్రే విజయ వీరయ్య, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం మండల చైర్మన్ శిఖ అరవింద్ గౌడ్, ఎండి ఖలీల్, తోట లోహిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో, రాష్ట్ర ప్రజాపాలన ప్రజా విజయోత్సవల్లో భాగంగా ,రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగరాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అర్బన్ దినోత్సవం లో భాగంగా మహిళలకు వివిధ బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాల విధి విక్రయాలకు రుణాల మంజూరు కోసం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం

- ప్రపంచ దివ్యాంగుల దినోత్సంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వం దివ్యాంగులకు హక్కులను కల్పించడంతో పాటూ సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని భువనగిరి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లాసంక్షేమ అధికారి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్యలతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల కోసం త్వరలో ప్రత్యేకంగా ఒక సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు శారీరక లోపమే గాని మానసికంగా మంచి వారన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. దివ్యాంగుల కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ర్యాంప్‌లు కట్టించడం జరిగిందన్నారు. అర్హులైన దివ్యాంగుల కోసం ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్‌ను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద వారి సామర్థ్యాన్ని బట్టి జాబ్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో జిల్లాలో కృత్రిమ అవయవాల కోసం ప్రత్యేకమైన క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు ద్వారా వారి వారి వైకల్యం ను బట్టి పరికరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో సదరం



క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులు శరీర లోపమే గాని మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారు అన్నారు. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులను భువనగిరి ఎంఎల్‌ఏ, కలెక్టర్ ప్రదానం చేశారు. అనంతరం కమిటీ మెంబర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సిడిపిఓలు, ఏపీఎంలు, దివ్యాంగుల అసోసియేషన్స్ వారు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది లు పాల్గొన్నారు.

గుండాల: దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని,వెళితే సాధించలేనిది ఏది ఉండదని మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ గుండాల భవిత కేంద్రంలో మంగళవారము ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ హాజరై మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే గాని మనస్సుకు కాదన్నారు.దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బందెల స్వప్నలత,సీఆర్పీ దేవనబోయిన లింగయ్య,ఐఈఆర్పి కుందారపు సత్యం,ఎం గంగాభవాని,స్పెషల్ ఎడ్యుకేటెడ్ టీచర్ ఎస్ సుచరిత,ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్,ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం పరంగా రావలసిన రాయితీలు వచ్చే విధంగా, వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాగుల దినోత్సవం సందర్భంగామండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహాధవరెడ్డి సూపర్‌ఇండెంట్ ఏ.లోకేశ్వర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రాం దయాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిహెచ్.చిత్తరంజన్, జి.శ్రీను, ఐఈఆర్‌పీ సిహెచ్.బాలరాజు. సిఆర్‌పి కె.సత్తయ్య పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: మండలంలోని భవితా కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీ మాట్లాడుతూ వీరిపై చిన్న చూపు చూడవద్దని, వీరిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన సహాయ సహకారాలు అందిస్తే ఎంతో ప్రతిభ కనబరుస్తారని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మంజుల మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో పనిచేసే శంకర్ రెడ్డి, భారతమ్మని, మమతాలని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమతా, శంకర్ రెడ్డి, భారతమ్మ, మేఘరాజు, ఐ ఈ ఆర్ పి శ్రీనివాసు, ఎల్ డి ఏ రాధిక , ఎం ఐ ఎస్ చైతన్య ,సి ఆర్ పి తిరుపతి పాల్గొన్నారు.

బాధితునికి ఫోన్ అప్పగింత

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది వీరస్వామి గౌడ్ నవంబర్ 5న బొల్లెపల్లి నుంచి భువనగిరి వస్తుండగా మొబైల్ ఫోన్ పోగా, మంగళవారం బాధితునికి పోలీస్ స్టేషన్లో సెల్ ఫోను అప్పగించినట్లు రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 5న బొల్లెపల్లి నుంచి భువనగిరికి వెళ్తుండగా మార్గమధ్యంలో రూ.21,999 విలువైన సాంసంగ్ మొబైల్ పోవడంతో భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో పిర్యాధు చేశారు. వెంటనే పోలీసులు మొబైల్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, ఐఎంఈఐ నంబర్స్ ఆధారంగా మొబైల్ ఆచూకీ కనిపెట్టి భాదితుడికి అతని మొబైల్‌ని భువనగిరి రూరల్ పోలీసులు అప్పగించారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుళ్ జి చెన్నకేశవులును భువనగిరి రూరల్, సీఐలు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు.

జాతీయ క్రీడలకు ఆలేరు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్



గత నెల 29 నుండి ఈనెల ఫస్ట్ వరకు కరీంనగర్ జిల్లాలోనీ హుజురాబాద్ లో శనిగరం పార్థసారథి ,68వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ బాలుల14 సంవత్సరాల రాష్ట్ర పోటీలలో, యాదాద్రి జిల్లా నుండి పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచగా, ప్రతిభ ఆధారంగా జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన పార్థసారథి జనవరి 1 నుండి 7 వరకు మధ్యప్రదేశ్ లో జరుగు అఖిలభారత పాఠశాలల సమైక్య క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటారు. పార్థసారధిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువా, మేమేంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి మంజుల మాట్లాడుతూ పార్థసారధికి మంచి భవిష్యత్తు ఉందని, మంచిగా చదివి అంతర్జాతీయ క్రీడాకారుడుగా ఎదగాలని కోరారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్యను. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలి

- నిందితున్ని కఠినంగా శిక్షించాలి
- మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కార్య5 పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంమండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నది. నాగమణికీ తల్లి తండ్రి లేరు. ఆ కుటుంబానికి కొంత ఆస్తి ఉంది తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తి లో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తక్కువ కులం వాడిని



పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీ కి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కోడవలితో నరికి చంపాడు. ఈ దారుణ ఘటన అగ్రకులదురహంకారం తో జరిగింది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహం లేక పోవడంతో ఇలాంటి కులదురహంకారహత్యలు బహిరంగంగా జరుగుతున్నాయని అన్నారు.గతంలో మిర్యాలగూడకు చెందిన మారుతి రావు తన బిడ్డ అమృత తక్కువ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు, అదే రూపంలో ఈరోజు నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు. నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పరుశరాములు బొట్టు శివకుమార్ జిట్టా నగేష్ కోడిరెక్క మల్లన్న గాదె నర్సింహా డైదా శ్రీను వంతెపాక కృష్ణ పెరిక విజయ్ పులమ్మ శ్రీకర్ దేవయ్య జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనమివ్వాలని ధర్నా



నవతెలంగాణ-రామన్నపేట

ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో పీహెచ్‌సీ ముందు ఆశాలు ధర్నా నిర్వహించి అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గతంలో ఆశ వర్కర్లు సమ్మె చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సిఐటియుతో చర్చలు జరిపి నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని, ఆశాల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆశాలకు 50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు, అదేవిధంగా పారితోషికం, సగం పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని వారు ఆరోపించారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మేడి అనిత, నకిరేకంటి సుమలత, జానకి, మామిండ్ల లక్ష్మి, శృతి, రేణుక, పారిజాత పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయులు జ్యోతిబా పూలే, డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని విగ్రహ ప్రతిష్టపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జ్యోతిబా పూలే, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, పోచంపల్లి మాజీ జడ్పీటీసీ స్వర్గీయ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ గోడపత్రిక- కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల సమక్షంలో ఆవిష్కరించి డిసెంబర్ 6వ ముక్తపుర్ లో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య కొమ్ము లక్ష్మణ్ కుక్క కుమార్ మాజీ సర్పంచ్ యాకరి నర్సింగ్ రావు అరుణోదయ సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీను దేవిగారి ధనుంజయ్య పాముకుంట్ల బస్వయ్య పెద్దల శ్రీను కరగాళ్ల కుమార్ కుక్క స్వామి చెరుకు వెంకటేష్ ఎడ్ల లింగస్వామి కొండమడుగు స్వామి మల్లేశం శ్రీకాంత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మండలం అనంతరం గ్రామంలో కుల మతాలకు అతీతంగా ఎండీ ఇల్యాస్ ఆధ్వర్యంలో అన్నదానం మరియు స్వాముల కు బట్టలు పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని ధనాల కన్నా అన్న ధనం గొప్పదని తెలిపారు. స్వాముల అన్న ధనం చెయ్యడం సంతోషం గా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం గురుస్వామి సుధామోహన్ రెడ్డి, నరేందర్ ,భాస్కర్ రెడ్డి, పాండు, సోమయ్య, నరేందర్ రెడ్డి, రవికుమార్ స్వాములు. అర్జున్, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేరా ?

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్



నవతెలంగాణ రామన్నపేట

మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాలలో 39 మంది విద్యార్థులు హాజరు కాగా పదిమందికి సరిపోను అన్నం కూడా వండి పెట్టలేకపోవడం బాధాకరమని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ విమర్శించారు. మంగళవారం మండలంలోని సిరిపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు అన్నం పెట్టే విషయంలో చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నా.. మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టకపోవడం వారి పనితనానికి నిదర్శనం అన్నారు. మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం, సమీక్షించకపోవడం మూలంగా విద్యార్థులు సగం కడుపుకి అన్నం తింటున్నారని ఆయన ఆరోపించారు. అంగన్వాడి కేంద్రంలో నాలుగు సబ్ సెంటర్లు ఒకే దగ్గర నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అధికారులు పాఠశాల సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అంగన్వాడి పిల్లలకు మెనూలో గుడ్డు ఉన్న ఈ రోజు ఎందుకు పెట్టలేదని వారి ప్రశ్నించా రు. సందర్శించిన వారిలో తెలుగు యువత నాయకులు పోచబోయిన మల్లేష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కుర్మా మహేందర్, గాదె జానీ, తదితరులు ఉన్నారు.

వికలాంగులైన పిల్లలను కంటికి రెప్పలా కాపాడు కోవాలి

నవతెలంగాణ -పెద్దవూర

దివ్యాంగులైన తమ పిల్లలను తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకొని ప్రతి గురువారం భవిత కేంద్రానికి వచ్చి ఫిజియో థెరఫీ చేయించుకోవాలని మండల విద్యాశాధికారి తరి రాము అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి మండల కేంద్రం లోని భవిత కేంద్రం లో ప్రపంచదివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు.అవయవలోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు.అన్నిరంగాల్లో నూ ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ప్రభుత్వం దివ్యాంగులైన విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఫిజియో థెరఫీకి వచ్చిన వారికి చార్జీలు, భోజన వసతి కల్పించ బడునని తెలిపారు..ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ రమేష్, కవిత,స్పెషల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్పెషల్ ఎస్జిటి మహేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేషు, ఝాన్సీ,శ్రీనివాస్, సుదర్శన్, సిఆర్పిలు పరమేష్, సక్రాం,విజయ, రమేష్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ- నాగార్జునసాగర్



తెలంగాణ ప్రభుత్వం , ప్రజాపాలన విజయోత్సవాలలో భాగముగా నందికొండ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారిలో నందికొండ రిసోర్స్ పర్సన్ లకు మొదటి బహుమతి , దీపిక, పైలాన్ కు రెండవ బహుమతి , ధనలక్ష్మి, రమ్య లకు మూడవ బహుమతి లు దక్కించుకున్నారు. విజేతలకు నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ , కమీషనర్ డి. శ్రీను బహుమతులు అందజేశారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయము నుంచి విజయ్ విహార్ వరకు ప్రజా పాలన విజయయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

పండ్లు పంపిణీ

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య సతీమణి వసంత మూడవ వర్థంతి సందర్భంగా మంగళవారం నార్కట్‌పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమం, అక్షర మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి సత్తయ్య, ఆగు అశోక్ ,నర్రా బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటన

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నేడు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా మంజూరైన చెక్‌లను అర్హులైన లబ్ధిదారులకు మధ్యాహ్నం 12 గంటలకు పంపిణీ చేసి,పలు గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల కార్యనిర్వహక అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు కోరారు.

చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్



నవతెలంగాణ- చండూరు

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10 తేదీన నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గట్టుప్పల చేనేత సహకార సంఘంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం చేనేత కార్మికులతో సమా వేశమై సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ పథ కాలను ఎత్తివేసిందని విమర్శించారు. చేనేత పడుగు పేకల ఆత్మీ య సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వర్కాల చంద్రశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ కర్నాటి వెంకటేశం, అశోక్, కృష్ణయ్య, మాణిక్యం పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ట్రాక్టర్ చోరీ

నవతెలంగాణ- వేములపల్లి

గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇంజన్ చోరీ అయిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను సిబ్బంది కార్యాలయం ముందు రాత్రి వేళ ఉంచి వెళ్లారు. మంగళవారం ఉదయం ట్రాక్టర్ కోసం సిబ్బంది వెళ్లగా కనిపించలేదు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న ట్రాక్టర్ చోరీకి గురి కావడం విశేషం. సమీపంలో సీసీ పుటేజీలు ఉన్నప్పటికీ ట్రాక్టర్ చోరీ జరగడం పట్ల పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా పశువైద్య సేవలు

నవతెలంగాణ -పెద్దవూర

మండలం లోని పెద్దవూర, తుంగతుర్తి, వెల్మ గూడెం, పోతునూరు, ఉట్లపల్లి, పులిచర్ల, చలకుర్తి పరిధిలోని అనేక గ్రామాలనుంచి పశు వైద్య శాలలకు వచ్చి తమ పశువులకు వాక్సిన్, టీకాలు, మినరల్ మిక్స్ వంటి వైద్య సేవలుపొందుతున్నారు. మండలం లోని పశు వైద్యాధికారులు పెద్దవూర పశు వైద్యధికారి నులక నాగార్జున్ రెడ్డి,ఉట్లపల్లి పశు వైద్యాధికారి చంద్రబాబు అహర్నిశలు పశువులకు గోపాలమిత్రల సహకారం తో వైద్య సేవలు అందిస్తున్నారు . అదే విధంగా మినరల్ మిక్సర్, వ్యాధి నిరోధక టీకాలు కింద హెచ్ ఎస్ డోసులు,వేస్తున్నారు .

సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ -నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ షాహీర్ అలీ ఆధ్వర్యంలో హిల్ కాలనీ లోని పలు వీధులలో చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ డ్యాం పై భద్రతా విధులు నిర్వహిస్తున్న డి /39 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ తో కలసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంక్షేమ సారధి కళాయాత్ర

నవతెలంగాణ- మాడుగులపల్లి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బచ్చలకూరి శ్రీనివాస్ నేతృత్వంలో సారధి కళాకారులు సంక్షేమ కళా యాత్ర తో ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆటపాటలతో కళా ప్రదర్శన నిర్వహించారు.మంగళవారం మండలంలోని పాములపాడు, కుక్కడం, మాడుగులపల్లి లో సంక్షేమ పథకాల ఆట పాటల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై పాటలతో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శాకీరా భేగాం,కత్తుల శంకర్,రేపూరి ప్రతాప్,నాగిళ్ల కొండల్,బందెల మల్లికా, సైదమ్మ,జాన్ పాల్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవూర

దాతల సహకారం అభినందనీయమని పులిచర్ల జెడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలోని పులిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కబడ్డీ దుస్తువులను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు.మండలం లోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన తోడిమ సుధాకర్ రెడ్డి సొంత ఖర్చులతో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన సుధాకర్ రెడ్డి నిజంగా మనసున్న మహారాజు అని కొనియాడారు.పాఠశాల అభివృద్ధికి సహకారం అందిచడం ఎంతో మంచి పరిణామమని అన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం దాతను ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో దేరెడ్డి అనంత రెడ్డి, శీను, నన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుంది

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటూ అండగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో చేనేత, జౌళిశాఖ, చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల చేనేత సహకారసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. చేనేత సమస్యలపై పోరాటాలతో తన రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని తెలిపారు. చేనేత అన్నలకు తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. గత ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం అన్ని



రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తీలు కడుతూ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్‌డీడీ పద్మ, ఏడీ మహ్మద్ ఖమీల్, తహశీల్దార్ హరికృష్ణ, చేనేత సహకారసంఘం అధ్యక్షులు, నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్, కందగట్ల బిక్షపతి, గోశిక రవి, జెల్ల లక్ష్మీనారాయణ, గుర్రం నర్సింహా పాల్గొన్నారు.

స్పీకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఐఎంఏ నీలగిరి



నవతెలంగాణ -క్లాక్‌టవర్

హైదరాబాదులో తాజ్ దక్కన్ హోటల్లో మంగళవారం జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బంజారా హిల్స్ సైంటిఫిక్ సెషన్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో నల్లగొండ నీలగిరి బ్రాంచ్ కి అవార్డు లభించింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు చేతుల మీదుగా ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, డాక్టర్ పుల్లారావు అందుకున్నారు. సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ డాక్టర్స్, హాస్పటల్ మీద జరుగుతున్నటువంటి భౌతిక దాడుల గురించి ఒక ఖచ్చితమైన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం డాక్టర్లకు అండగా ఉంటుందని తెలిపారు. నకిలీ డాక్టర్ల మీద నిఘా ఉంచి అర్హత ఉన్న డాక్టర్లకు తగు సదుపాయాలు కల్పించి వారికి సరైన ప్రొటెక్షన్ ఫోర్స్ ఇస్తుందన్నారు.ఈ సందర్భంగా ఐఎంఏ నీలగిరికి అవార్డు రావడం పట్ల పలువురు డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. బంజారా హిల్స్ ఐఎంఏ తొలి ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, పార్లమెంట్ సభ్యులు ప్రసాద్ రావు గారు, మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాలరావు , అధ్యక్షులు, డాక్టర్ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్, డాక్టర్ కిషన్, డాక్టర్ అశోక్, డాక్టర్ రవీందర్ రెడ్డి,డాక్టర్ బాలరాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ వసంతరావు, డాక్టర్ చరణ్, డాక్టర్ స్రవంతి,పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపట్టాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దేశ జనాబాలో 50శాతంకు పైగా ఉన్న బీసీలకు 15శాతం కూడా ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లన్ని అగ్రకులాలకే కేటాయిస్తున్నారని అన్నారు. 2025 జనవరిలో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని, బీసీల జనాబా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని, చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని, చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

వికలాంగులకు ఆటల పోటీలు

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత సెంటర్‌లో వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లావూరి బాలు మాట్లాడుతూ వైకల్యం అనేది లోపం కాదని సమాజంలో అందరితో పోటీ పడవచ్చని అన్నారు. రాణించాలని వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రం పంపిణీ చేసారు. అనంతరం తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించారు. క్రీడలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోపాధ్యాయులు జ్యోతి, బ్రహ్మాచారి, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ఎం.నంద విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు శ్రీకాంతాచారి

- మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరిలూది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానం తో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుషంగుల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ జూపల్లి నాయకులు దంతపల్లి సత్తిరెడ్డి, రామకృష్ణ,బోనకూర మల్లేష్ ,మెటె వెంకటేష్, కట్ట శ్రీకాంత్ గౌడ్, కట్ట ప్రవీణ్, ఉపేందర్ ముదిరాజ్, తిప్పారం బానుప్రకాశ్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం

క్లాక్‌టవర్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ గడియారం సెంటర్లోని వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరవీరుల ఆశయాలు ఫలించాలంటే, మళ్లీ కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. ఈ కార్యక్రమంలో..మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్,సింగం రామ్మోహన్, కౌన్సిలర్ మారగోని గణేష్, కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి రంజిత్,కొౌకూరి వీరాచారి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి,మెరుగు గోపి,కందుల లక్ష్మయ్య,ఊట్కూరు సందీప్ రెడ్డి, బొజ్జ వెంకన్న దొడ్డి రమేష్, హసన్ సలీమ్, షబ్బీర్,మొయిజ్, రుద్రక్షి వెంకన్న, కంకణాల వెంకట్ రెడ్డి వీరమల్ల భాస్కర్, అవినాష్ కన్నబోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి ఆశయ సాధనకు కృషి చేయాలి

మిర్యాలగూడ రూరల్: తెలంగాణ భావితరాల భవిష్యత్తు కోసం మలి దశ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు శ్రీకాంతాచారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమకారులపై నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దమనకాండ, అరెస్టులను చూసి కాసోజు శ్రీకాంతాచారి తట్టుకోలేక ఉద్వేగంతో కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన చావుతో అయినా మొండి ప్రభుత్వంలో చలనం వచ్చి తెలంగాణ వస్తుందన్న ఆశతో ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోల్ పోసుకోని ఆత్మబలిదానం చేసుకున్నాడని అన్నారు. శ్రీకాంతాచారి మరణం వృథా కాలేదని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వర్‌యాదవ్, దొనేటి శేఖర్, లక్ష్మణ్, ఎల్లయ్య, రాంబాబు, బన్ని, రాజశేఖర్, రాము, కిరణ్, అశోక్, నాగరాజు, వంశీ, రంగా, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన దేవరకొండ డిఎస్పీ

నవతెలంగాణ-మర్రిగూడ



వార్షిక తనిఖీ లో భాగంగా దేవరకొండ డిఎస్పీ గిరిబాబు మంగళవారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదుల పట్ల ఏవిధంగా వ్యవహరి ంచాలో అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, మాదకదవ్యాల నియంత్రణ గురించి ప్రజలలో ఏ విధంగా అవగాహన కల్పించాలో సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఆయన వెంట సి ఐ నవీన్ కుమార్,ఎస్సై యం.రామకృష్ణారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా రమావత్ రాంబాబు

నవతెలంగాణ-పెద్దవూర



ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా పెద్దవూర మండలం పొట్టివాని తండా గ్రామపంచాయతీ కి చెందిన రమావత్ రాంబాబు మంగళవారం జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంటుగా ఎన్నికయ్యారు. జిల్లాలోనే అత్యధికంగా పని దినాలు కల్పించడం వల్ల అందుకుగాను డీఆర్‌డీఓ పీడీ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్నారు. నాయినవానికుంట తండా, పొట్టేవానితండా గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

7న నల్గొండ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం ఈనెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం తన చాంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై జిల్లా అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక సమాచారం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్, నల్గొండ మెడికల్ కళాశాల ప్రారంభం, స్కిల్ సెంటర్ తదితర వాటిని ప్రారంభించి అనంతరం నల్గొండలోని నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయా కార్యక్రమాల వద్ద ఇన్చార్జి అధికారులు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ సభ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు .ఈ విషయమై ఆమె నీటిపారుదల శాఖ ,వైటీపీఎస్, మున్సిపల్ ,రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు .రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తదుపరి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు, ఏర్పాట్లపై సూచనలను తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

మహిళలను శక్తివంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను శక్తివంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం శకుంతల ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే వడ్డీ లేని రుణాలు ఇస్తామని నాడు ఇచ్చిన హామీ నేడు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ పదేళ్లలో 7 లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు, 500 రూపాయలకే గ్యాసు, 200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి హామీలు అమలు చేసిందని చెప్పారు. మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందన్నారు. మహిళా శక్తి బిల్డింగ్ కూడా త్వరలో మంజూరు చేయిస్తానన్నారు. 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ బాలయ్య, టిఎంసి పద్మ, స్థానిక కౌన్సిలర్లు, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

కేజీవీబీ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- ప్రిన్సిపాల్ ఉమాదేవి నిర్లక్ష్యం పై తీవ్ర ఆగ్రహం
- నవతెలంగాణ కథనాలకు స్పందించిన కలెక్టర్

నవతెలంగాణ-శాలిగౌరారం



ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన విద్యాలయాలు కాస్త సంబంధిత పాఠశాలను ప్రిన్సిపాల్ పట్టించుకోక శాలిగౌరారం కే జీ బీ వి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ శాలిగౌరారంలోని కేజీబివి పాఠశాలను, వల్లాల లోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత ప్రిన్సిపాళ్ళ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, పాఠశాల తరగతి గదులను, వంటగదులను, పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వాష్ ఏరియా టాయిలెట్స్, అక్కడ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రిన్సిపాల్ ఉమాదేవి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ఇలా పునరావృతమైతే ఉపేక్షించేది లేదు అని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎస్ ఓ ఉమాదేవి పై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించి తనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు భోదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, మండల విద్యా శాఖ అధికారి మందుల సైదులు,డిటి వరప్రసాద్, ఆర్ ఐ అజారుద్దిన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జావిద్ అబిడి స్మారక అవార్డు అందుకున్న రాపోలు భాస్కర్



అవార్డు అందుకుంటున్న రాపోలు భాస్కర్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వికలాంగుల హక్కుల సేవలో దశాబ్దాలుగా పనిచేస్తున్న పట్టణానికి చెందిన అడ్వకేట్ రాపోలు భాస్కర్ కు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భారతదేశంలో హక్కుల చట్టాలను సాధించిన స్వర్గీయ జావేద్ అభివృద్ధి స్మారక అవార్డును సోమవారం జవాబు టీవీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వికలాంగుల కోసం ఉచిత న్యాయ శిబిరాల నిర్వహించి వారికి చట్టపరమైన హక్కులు ప్రభుత్వ పథకాలు అందించడంలో రాపోలు భాస్కర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీం వర్క్స్, జవాబు టీవీ సంయుక్త ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును రాపోలు భాస్కర్ కు అందించడం పట్ల రాష్ట్ర వికలాంగుల సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా మహాసభలకు కదిలిన ఎర్రదండు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మిర్యాలగూడలో జరుగుతున్న సిపిఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు రెండవ రోజు మంగళవారం ప్రతినిధుల సభ బృందావన గార్డెన్ లో అతి ఉత్సాహపూర్వతమైన వాతావరణంలో ప్రారంభంమైనవి ఈ మహాసభలకు నార్కట్ పల్లి మండలం నుంచి 15 మంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ మహాసభలకు పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, కల్లూరి యాదగిరి,జాల యాదమ్మ, కల్లూరి యాదమ్మకొప్పు శ్రవణ్, దండు రవి, కల్లూరి కంఠం, కట్ట రామచంద్రం, ముప్పిడి సత్యం, దండు నాగరాజు, శ్రీను, శంకరయ్య, హాజరయ్యారు.

5న జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



యశోద హాస్పిటల్, మలక్ పేట సౌజన్యంతో ఈనెల ఐదున జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్,నల్గొండ ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మీడియా కార్యదర్శి కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆశ్వాక్ అహ్మద్, మలక్ పేట యశోదా హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సాజిద్‌లు వివరాలు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...నిరంతరం ఉరుకుల పరుగుల జీవితంలో జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, వారి సంక్షేమం కోసమే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కార్తీక వనభోజనాలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. ఈనెల 5న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, హెల్త్ క్యాంపు నిర్వహణకు వైద్య రంగంలో అపార అనుభవం ఉన్న ప్రముఖ యశోద హాస్పిటల్స్ ముందుకు వచ్చారన్నారు. యశోద హాస్పిటల్స్ సహకారంతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును జిల్లా కేంద్రం లో పని చేస్తున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెటిక్, గైనిక్, షుగర్, బిపి, ఈసిజి, 2 ఈకో, బిఎండి బోన్ మినరల్ టెస్ట్, వెంటనే రిజల్ట్ వచ్చే టెస్టులన్నీ చేస్తామని తెలిపారు. అందుబాటులో లేని టెస్టులను మలక్ పేట యశోద హాస్పిటల్‌లో 50 శాతం డిస్కౌంట్తో ఏర్పాటు చేశామని, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టెస్టులలో ఏమైనా ఆరోగ్య సమస్యలు నిర్ధారణ అయితే జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా యశోద హాస్పిటల్ లో వైద్యం అందజేస్తామన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్యపరీక్షలు

నవతెలంగాణ-రామన్నపేట



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులందరినీ పరీక్షించి మందుల అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ లహల్ బహదూర్, ఎంపీడీవో భూక్య యాకూబు నాయక్ వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఖదీర్ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వార్షిక వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వార్షిక వేడుకలను భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న నాయకులు మరియు కార్యకర్తలు అండగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో ఆకుల శ్రీనివాస్. కృష్ణ. నర్సింగరావు. హరీష్. పృథ్వి రాజ్. ఫెరోజ్. ఆనంద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించడం దివీస్ యజమాన్యాన్ని అభినందించారు. దివీస్ ఆధ్వర్యంలో ఎల్లగిరి, ఎల్లంబావి కైతాపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుల్లో రాణిస్తారని గ్రామ కార్యదర్శి ఎన్.భవాని మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్, వి.విజయమ్మ డాక్టర్ జయంత్ కుమార్ దివీ స్ ప్రతినిధులు సాయి కృష్ణ వంశీకృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సుద్దాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కోల సోమన్న, కడమంచి అంజయ్యలు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం సుద్దాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్నందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మొగులాల్ నాయకులు మిర్యాల ఐలయ్య, ఎగమాటి సాగర్ రెడ్డి, యమగాని రాములు, మిర్యాల కుమార్, గడ్డమీది పరుషరాములు, కాసం నాగేష్, సత్యనారాయణ, మల్లేష్, నర్సింహ్మా పాల్గొన్నారు.

దరఖాస్తుకు ఆహ్వానం

నవతెలంగాణ-చండూరు

స్థానిక కేజీబీవీ పాఠశాలలో పీజీసీఆర్టీ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఓ మంజుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక సంవత్సరం వరకు మాత్రమే పోస్టు ఉంటుందని పేర్కొన్నారు. మరో రెండు రోజులో మహిళా అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-చిట్యాల

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగాముని్సపల్ కార్మికులకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ భావన సంఘం వారికి మంజూరైన చెక్కులను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ప్రతి ఒక్కరికీ సంక్షేమం : ఆర్డీఓ

నవతెలంగాణ-చండూరు

ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడారు. అనంతరం మహిళా సంఘాలకు ఎస్బిఐ చెక్కులు అందజేశారు. స్థానిక గెస్ట్ హౌస్ లో నిర్వహించిన హెల్త్ క్యాంపును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్పర్సన్ దోటి సుజాత వెంకటేష్, ఎంపీడీవో రామ్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, కమిషనర్ మున్వర్ ఆలీ, డిప్యూటీ తాసిల్దార్ నిర్మల, మేనేజర్ అరుణ, వైద్యాధికారి మాస రాజు, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, మంచుకొండ కీర్తి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

దుర్భరం విద్యార్థుల జీవితం : బీఆర్ఎస్వీ

నవతెలంగాణ-దామరచర్ల



గురుకు లాల్లో విద్యార్థుల జీవితం దుర్భరంగా మారిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్ అన్నారు. గురుకులాల పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని అద్దె భవనంలో పాఠశాల కోనసాగుతుండడం తోపాటు నాసిరకం బియ్యం కూరగాయలు, సరుకులు లతో వండుతున్న బోజనాలను తినలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని చెప్పారు. విద్యార్థులు పడుకో వడానికి వసతి సరిగా లేదని చెప్పారు. కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్స్, బాత్రూంలలో సక్రమంగా లేవని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలని నాణ్యమైన భోజనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి , మాజీ జెడ్పిటిసి హతిరం నాయక్, ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్,సాయి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగా-చింతపల్లి

మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన శెట్టి మల్ల విక్రమ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో మరణించినాడు. చనిపోయిన వ్యక్తి తల్లిదండ్రులు లకు వెంకటమ్మ,వెంకటయ్య లకు మంగళవారం మాల మహానాడు మల్ల కమిటీ ఆధ్వర్యంలో రూ.5000 కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు చింతపల్లి మండలం కన్వీనర్. గాదరి జంగయ్య,రాష్ట కన్వీనర్ నల్లా వెల్లి సంజీవ,.మండల కో కన్వినర్ గెంటేల ఆంజనేయులు, సింగర్ కూన యాదయ్య, మండల కన్వీనర్ నల్లవేల్లి సైదులు,హైద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆరుట్ల శంకర్,.నరిమల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం వికటించి ఏడుగురు విద్యార్థినులకు అస్వస్థత

- చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదర్శ పాఠశాల వసతి గృహంలో మధ్యాహ్న భోజనం వికటించి ఏడుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థినులు తెలిపిన వివరాల ప్రకారం.. నాణ్యత లేని బియ్యం వండడంతో అది తిని అజీర్తి ఏర్పడి కడుపులో నొప్పి వచ్చిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఏడుగురు విద్యార్థినుల్లో నలుగురికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడడంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మిగతా ముగ్గురు స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్ద చికిత్స తీసుకుంటున్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ

విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాట మడుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆకారపు నరేశ్, కంభంపాటి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఏపల్లి మండలం ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిన్ కావడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్‌పాయిజన్ సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి చలనం లేదని పేర్కొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్రా వ్యాప్తంగా గురుకులాలలో ని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆలేరు పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకులం, మైనార్టీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం బీఆర్ఎస్ ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తుంగ బాలు గురుకులాల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్వానంగా ఉన్న వంటశాల, కూరగాయలు, టాయిలెట్ రూమ్స్‌ను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని రికార్డు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ , కౌన్సిలర్ బేతి రాములు ,జిల్లా గ్రంథాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పార్టీ జనరల్ సెక్రెటరీ కుండే సంపత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ ,కుళ్ళ సిద్దులు, టింకు పాల్గొన్నారు.

నల్లగొండలో 2 కె రన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్. జి కళాశాల మైదానం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన 2 కె రన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ జండా ఊపి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన బొంగరాల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాల మల్లేష్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇటీవల కాలంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్‌కు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లా సీపీఐ కార్యాలయం బొమ్మగాని ధర్మం భిక్షం భవన్‌లో బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామపక్ష రాజకీయాల్లో పాల్గొంటూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ వ్యవసాయ కార్మిక సంఘం, బీసీ హక్కుల సాధన సమితిలో రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల కాలంలోనే హనుమకొండలో జరిగిన సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల్లో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారని ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్న బాల మల్లేష్ హఠాత్తుగా మరణించడం కలచివేసిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, కే ఉప్పలయ్య గుండు వెంకటేశ్వర్లు పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు నంద్యాల రామిరెడ్డి ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంపాల మల్లయ్య దొంతగాని సత్యనారాయణ, ఎడెల్లి శ్రీకాంత్ గోపన బోయిన వెంకటేశ్వర్లు గోవిందు అరుణ రవి చెన్నకేశవులు పాల్గొన్నారు.

'పండ్ల వ్యాపారస్తులు ఐక్యంగా ఉండాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్

పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లాతో కలిసి సంఘ నిధి నుండి పది మంది సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా, సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, లాల్ బాబు, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో జారిపడి ఒకరు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్సారెస్పీ కాలువలో జారిపడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని ఖాసీంపేట గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. మండల ఎస్సై మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.... నల్లగొండ పట్టణానికి చెందిన వంగాల గోపాల్ తండ్రి లింగయ్య, వయస్సు 45, ట్యాంకర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి గోపాల్ తన తోటి ట్యాంకర్ డ్రైవర్లతో కలిసి ఖాసీంపేట రోడ్ వద్ద ఉన్న పెట్రోల్ బంకులో తమ వాహనాలు పెట్టుకున్నారు. అందరు కలిసి భోజనాలు చేసి ఎవరి వాహనములో వారు నిద్ర పోయారు. గోపాల్ రాత్రి సమయములో బహిర్భూమికి పక్కనే ఉన్న స్వామి నారాయణ గురుకుల స్కూల్ పక్కనున్న ఎస్సారెస్పి కాలువ వైపు వెళ్లి అక్కడే కింద పడి చనిపోయాడు. మంగళవారం ఉదయం తోటి డ్రైవర్లు చూసి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుని కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేశ్వర్ వెల్లడించారు.

నల్ల బ్యాడ్జిలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-మఠంపల్లి

ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టు కోవాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ తమ ఉద్యోగాలను క్రమబద్ధీ కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బాబు, మోతిలాల్, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో 6 ద్విచక్ర వాహనాలు, ఆటో స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జరిగిన వివిధ దాడులలో ఆరు ద్విచక్ర వాహనాలు, ఆటో, 450 కిలోల నల్ల బెల్లం, 350 కిలోల పట్టిక, 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జిన్నా నాగార్జునరెడ్డి తెలియజేశారు. చింతలపాలెం మండలం ఎర్రగుంట తండా కు చెందిన పద్య నరసింహ నందిగామ నుండి నాగరాజు ఆయన భార్య సుజాత సాయంతో 450 కిలోల నల్ల బెల్లం తరలిస్తుండగా దొండపాడు వద్ద సీజ్ చేసినట్లు తెలియజేశారు బెల్లం అమ్మిన నందిగామ వ్యాపారి రామకృష్ణ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు కొత్త తండా కు చెందిన భూక్యా పీకభూక్యా చంటి భూక్యా తేజ భూక్యా వినోద్ బానోతు లచ్చిరాం 3 ద్విచక్ర వాహనాలపై 350 కిలోల పట్టిక 15 లీటర్ల సారా తరలిస్తుండగా వారి మూడు వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు మఠంపల్లి మండలం కొత్త తండకు చెందిన రవీందర్ సారా తరలిస్తుండగా వాహనం సీజ్ చేశామన్నారు చింతలపాలెం మండల పరిధిలో ఆరు లీటర్ల సారా తరలిస్తుండగా వాహనం సీజ్ చేశామన్నారు కొత్త తండా మా లోతు పచ్చ ఏడు లీటర్ల సారా తీసుకెళ్తుండగా వాహనం సీజ్ చేశామన్నారు ఈ దాడుల్లో ఎస్సైలు జగన్మోహన్ రెడ్డి దివ్య సిబ్బంది వెన్నెల రుక్మారెడ్డి నాగమణి జయరాజు రవికుమార్ బాలు నవీన్ మోహన్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని బరాఖత్ గూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం హుండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి12న హుండి లెక్కించామన్నారు. సుమారు 7 నెలల అనంతరం ఆలయ కమిటీ గ్రామస్తుల సమక్షంలో హుండి లెక్కింపు ప్రారంభమైంది. లెక్కింపు పూర్తయిన అనంతరం స్వామి వారి హుండీ ఆదాయం, 96,285 వేలు వచ్చాయని ఆయిన తెలి పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడెం డివిజన్ దేవాదాయ శా ఖ అధికారి ఏడుకొండలు, దేవస్థా న మాజీ ఈవో టిపి చలపతి, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసా చార్యులు,గ్రామ పెద్దలు కాలే సా మేలు, పోలిశెట్టి శ్రీనివాస రావు, సత్యనారాయణ, చిర్ర నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిది

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మరణం లేనటువంటి వాళ్ళు, మరణించినా ప్రజల హృదయాలలో బ్రతికి ఉన్నవాళ్ళు, తాము జీవించి లేకపోయినా తమ ఆశయాలను భావితరాలకు అందించగలిగిన వాళ్ల మాత్రమే అమరులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, చింతకుంట్ల మనోజ్, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలను మండలం లోని గోరంట్ల లో మంగళ వారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన తొలి అమరుడు నేటికీ 15 ఏండ్లు కావస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడోజు వెంకటాచారి, తాడోజు విక్రమాచారి, తాడోజు భీష్మాచారి, పోతుగంటి వెంకటాచారి పోతుగంటి రామ్ చరణ్ బై రోజు విశ్వనాథ చారి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీనియర్ నాయకులు పైడిమరి సత్తిబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్‌లు అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, కేసీఆర్ దీక్ష, తెలంగాణ వాదుల పోరాటాలు ఏకం కావడం వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్తిబాబు, కౌన్సిలర్లు మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్,చింతల లింగయ్య, షేక్ ఖాజా, 26వ వార్డు ఇంచార్జ్ మహ్మద్ షాకీర్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానీఖర్జ్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఉద్యమ మలిదశ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనార్ధన చారి,ఉపాధ్యక్షులు వంశీకృష్ణ చారి, కోశాధికారి మధుచారి,గౌరవ అధ్యక్షులు వీరాచారి,ముఖ్య సలహాదారులు నాగ బ్రహ్మాచారి, వీర బ్రహ్మాచారి, ప్రసాద్ చారి, క్రాంతి చారి, కోట చారి, సైదాచారి, బాబూ సత్యనారాయణ చారి, నాగరాజు పాల్గొన్నారు.

దేవాదాయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు

నవతెలంగాణ -చిట్యాల

ప్రభుత్వ దేవాదాయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కృష్ణానాయక్, జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ అన్నెపర్తి సులోచన, డివిజన్ అధికారి బి సుమతి ,ఈవో అంబటి నాగిరెడ్డి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూములను, ప్రభుత్వ భూములను మంగళవారం వారు పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న హోటల్ ఇతర కంపెనీల పనులను నిలిపివేస్తూ ,సర్వే చేసి ప్రభుత్వ దేవాదాయ భూములకు హద్దులు నిర్వహించే వరకు ఇక్కడ ఎలాంటి పనులు చేపట్టిన సంబంధిత వ్యక్తులపై వాహనాలపై చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణం, హోమాలు, పల్లకి సేవ, విష్ణు సహస్ర నామ పారాయణం, లలిత సహస్ర నామ పారాయణం మొదలగు కార్యక్రమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న అన్నారు. మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పింఛన్ చేయాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, డబుల్‌బెడ్‌రూమ్‌లు అందించాలన్నారు. కార్యక్రమంలో అహ్మద్‌ఖాన్, రమేష్, పోలగాని వెంకటేష్, రాచూరి సైదులు, చింతల బాలకృష్ణ, సైదులు, సోమయ్య పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మంగళవారం వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ గురవయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగ విద్యార్థులందరూ ప్రభుత్వం అందించే కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు వారికి నెలనెల వచ్చే భృతి కూడా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం భవిత సెంటర్ చిలుకూరులో ఫిజియోథెరపీ డాక్టరు అందుబాటులో ఉంటారు కనుక వారి సేవలను వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ టీచర్ సుమలత పద్మ విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మునగాల: మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ఘనంగా దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులందరిని కూడా మిగతా విద్యార్థులతో సమానంగా చూడాలని సూచించారు. అనంతరం ఆటల్లో గెలుపు పొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, ఐఇఆర్పీలు కవిత, శ్రీదేవి, సిఆర్పీలు వెంకటేశ్వర్లు, రాజేం ద్రప్రసాద్, కోటేశ్వరరావు, ఎల్డి ఎ ప్రసాద్, మెస్సెంజర్ శ్రీను పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎస్‌ఎస్‌పి క్యాంపు భవిత కేంద్రంలో సమగ్ర శిక్షణ అభియాన్ విద్యాశాఖ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులకు వైకల్యం అనేది శరీరానికే కానీ వారి మనసుకు కాదన్నారు నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు ఇవ్వడానికి భవిత కేంద్రం ఉందన్నారు. మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షణ వారు ఉచిత ఉపకరణాలను ఉచిత ఆపరేషన్లను అలవెన్స్‌లను ఇవ్వడం జరుగుతుందన్నారు. భవిత కేంద్రమునందరి ఐఈ ఆర్‌పి సేవలు వినియోగించుకోవాలన్నారు. పిఎస్‌హెచ్ఎం సుహాసిని మాట్లాడుతూ చిన్న పిల్లలకు భవిత కేంద్రాలు అందించే సేవలను తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ మీరా నందిపాటి సైదులు అబ్దుల్ హలీం జయరాజు నాగమణి బ్రహ్మం సలీమా పాల్గొన్నారు.

తిరుమలగిరి : వైకల్యంతో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ అందరికి స్ఫూర్తినిస్తున్న వికలాంగులకు అందరు చేయూతనివ్వాలని గౌరవించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల ఆదర్శ పాఠశాల అనంతారంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులు వికలాంగుల హక్కులు సమాజ స్రవంతిలో కలుపుకొని ముందుకు సాగాలి అనే అంశాలపై అవగాహన పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ కొంతమంది వికలాంగులను సన్మానించి వారికి భోజన ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు భరత్ కుమార్ ఐ ఆర్ పి వాణి, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం మంగళవారం మండల విద్యాధికారి అధ్యక్షతన నిర్వహించారు.విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి పి సైదా నాయక్ మాట్లాడారు. వివేరా హోటల్ యాజమాన్యం వారి సహకారంతో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా వివేరా హోటల్ యాజమాన్యం భవిత కేంద్రానికి బోధనాభ్యాసన సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య , వివేరా హోటల్ యాజమాన్యం కావ్య , భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఆవుల గీత , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరో 60 మంది కంటి ఆపరేషన్ల కోసం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్ లో చేయించుకున్న 100 మందిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు అనంతరం మరో 60 మంది కంటి ఆపరేషన్ల కోసం వెళ్తుండగా తగిన సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

స్వాములు ఆదర్శంగా నిలవాలి

ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

మాలాధారణ చేసిన స్వాములు సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. నందికొండ మునిసిపాలిటీ నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని అయ్యప్ప దేవాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ రమేష్ జి ఆహ్వానం మేరకు మంగళవారం పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి ,చిన్ని గురుస్వామి,వాసు గురుస్వామి,మిట్టపల్లి శ్రీనివాస్, బిన్నీ, గుజ్జుల కొండలు, రమణ, సతీష్ గౌడ్,రామకృష్ణ,శేఖర చారి,బాలాజీ నాయక్,చందూలాల్,రాధిక బాయి, తయమ్మ, సైదమ్మ,రాధపాల్గొన్నారు.

మాల సంఘ మండల అధ్యక్షుని తొలగింపు

నవతెలంగాణ-గరిడేపల్లి

మాల సంఘ గరిడేపల్లి మండల అధ్యక్షుడు గుంటి వెంకటేశ్వర్లును తొలగించినట్లు జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ మాల మహానాడు సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న గుంటి వెంకటేశర్లు తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశామన్నారు

అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 14వ రోజు మంగళవారం స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్నిపారిశ్రామిక నేతలు బండారు కుశలయ్య గుడిపాటి నవీన్ మరియు నేతాజీ కూరగాయల మార్కెట్ వారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ ముఖపాటి వెంకటేశ్వరావు. రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, సుబ్బారెడ్డి ఫుల్ మేడ్ ఆశ్రమం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన తమ్మడబోయిన అర్జున్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన పూర్తయితే బడుగు, బలహీనవర్గాల జీవితాలు బాగుపడ్తాయని, బీసీల్లో అన్ని కులాలకు వారి జనాభా ప్రకారం వాటా దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టిత చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన రోజే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వట్టె జానయ్యయాదవ్, పిల్లి రామరాజుయాదవ్, సూర్యారావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు రగ్గులు పంపిణీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

విద్యార్థులు విద్యాబుద్ధులు క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తాసిల్దార్ మహేందర్ రెడ్డి అన్నారు మంగళవారం పురపాలక కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో మహమ్మద్ అలీ సుమారు 25 వేల రూపాయల విలువ చేసే 75 రగ్గులువిద్యార్థులకు పంపిణీ చేశారు. వీరితోపాటు డిప్యూటీతాసిల్దార్ నాగేశ్వరరావు ఆర్ ఐ వెంకట్ రెడ్డి హాస్టల్ వార్డెన్ చంద్రకళ ఉన్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

నవతెలంగాణ-అడ్డగూడూర్

అడ్డగూడూరు మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల / కళాశాలలో వృక్షశాస్త్రం సంబంధించిన సబ్జెక్ట్ పోస్టు ఖాళీగా ఉన్నది. కావలసిన అర్హతలు ఎమ్మెస్సీ బాటని లేదా ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, అతిథి అధ్యాపకులుగా చేయాలనుకున్నవారు కళాశాల ప్రిన్సిపాల్ విజీనా చౌదరి ఫోన్ నెంబర్ 7032814727 సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

వల్లాల మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ కలెక్టర్

- ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. కృష్ణమోహన్ ను సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ

నవతెలంగాణ -శాలిగౌరారం

పాఠశాలతో పాటు, వంటగది, డైనింగ్, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినందుకుగాను శాలిగౌరారం మండలం వల్లాల ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కె. కృష్ణమోహన్ ను సరెండర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె వల్లాల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల వంటగదిని, వంటగదిలోని సరుకులను, వంటగది పరిసరాలను, అదేవిధంగా పాఠశాల పరిసరాలను తనిఖీ చేసిన సందర్భంగా వంట గదిలో అపరిశుభ్ర వాతావరణం ఉండడం, అంతేకాక సరుకులు, కూరగాయలు అన్నింటిని శుభ్రంగా ఉంచకపోవడం ,వీటన్నింటి పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. కృష్ణ మోహన్ ను సరెండర్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదిలోకి వెళ్లి



విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో వివిధ అంశాలపై ప్రశ్నలు,జవాబులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీడీఓ. గార్లపాటి జ్యోతి లక్ష్మి, మండల విద్యా శాఖ అధికారి మందుల సైదులు,డిటి వరప్రసాద్, ఆర్ ఐ అజారుద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ , కృష్ణ మోహన్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

నవతెలంగాణ -క్లాక్‌టవర్

నల్గొండ జిల్లా కేంద్రం లో మహిళ శిశు, వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని అంబేద్కర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా క్లాక్ టవర్ సెంటర్లో ర్యాలీని జాయింట్ కలెక్టర్ జె శ్రీనివాస్ జెండా ఊపి క్లాక్ టవర్ నుండి అంబేద్కర్ ఆడిటోరియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ అమరేందర్ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం సేవ చేసిన వికలాంగ సంఘాల నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి అదనపు జిల్లా వైద్య అధికారి కళ్యాణ్ చక్రవర్తి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి విమల , వికలాంగ సంఘాల ప్రతినిధులు సిడిపివోలు లావణ్య. ఆశ .అంజు .ఉదయశ్రీ



హరిత, ఆఫీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి. నాగిరెడ్డి .సునీత .తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ

నవతెలంగాణ-మోటకొండూరు

అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు గురు స్వామి భాస్కరుని రఘునాథ రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య నాయకులు విచ్చేస్తున్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో రావాలని విగ్రహ ఊరేగింపు, ఎదుర్కోలు, పంబ అరట్టు, సాయంత్రం వరకు ఉంటాయని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యం

నవతెలంగాణ-మోటకొండూరు

అధికారం చేపట్టి ఏడాది కాలం గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మంగళవారం రోజున మండల కేంద్రంలోని సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్య నారాయణ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు ఐదు లంక్షల స్కీం సంబంధించి అఖిల పక్ష కమిటీ వేయాలని కొత్త రేషన్ కార్డు మహాలక్ష్మి పథకం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదెగొని మాణిక్యం, కార్య వర్గ సభ్యులు ముస్కు పెంటా రెడ్డి, ఆలేటి బాలరాజు, బొల్ల శ్రీను, పల్లె వెంకన్న, పసుల నరసింహ, బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, చొప్పరి భాగ్యమ్మ పాల్గొన్నారు .

కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి

నవతెలంగాణ- నకిరేకల్

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఆయన చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

క్లాక్‌టవర్ : బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాంతాచారి 15 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, తెలంగాణ బెస్తసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ,జిల్లా కోశాధికారి జెరిపోతుల రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ ,విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లేటి లక్ష్మీనాచారి, జిల్లా కార్యదర్శిలు మచ్చ నాగరాజు యాదవ్, తదితరులు పాలుగోన్నారు .

భగవద్గీత కంఠస్థ పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో గీతా జయంతి మహోత్సవాలు 2024లో భాగంగా శ్రీవాణి విద్యాలయం విద్యానగర్ భువనగిరిలో శ్రీమద్ భగవద్గీత కంఠస్థ (పఠణ) పోటీలు 6వ 7వ తరగతి విద్యార్థులకు ఒక విభాగంగాను 9వ10వ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు రెండవ భాగంగాను పద్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు సేవ్యా నాయక్ ధర్మ ప్రచార మండలి సభ్యులు మరియు పోల శ్రీనివాస్ గుప్తా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార మండలి ఉపాధ్యక్షులు వార్ల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమేష్ శర్మ,, భీష్మాచారి, కే రాజేశ్వరి, డి కిషోర్ పాల్గొన్నారు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-బొమ్మలరామారం

హరిహరపుత్ర అయ్యప్పస్వామి 18 వ మహాపడి పూజ బొమ్మలరామారం మండలంలోని ఓం శివ ఫంక్షన్ హాల్ లో మంగళవారం వైభవంగా జరిగింది.స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించారు.బండి రాజు గౌడ్ 18వ మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మండల నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులు అనేక రంగాల్లో రాణిస్తున్నారని ప్రభుత్వం కూడా చేయుతనిస్తున్నదని ఆయన అన్నారు.



వికలాంగులను చిన్నచూపు చూడవద్దని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. సమావేశంలో మున్సిపల్ డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, జూనియర్ అకౌంటెంట్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, వికలాంగుల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదులు పాల్గొన్నారు.